క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డుల ప్రదానం

బషీరాబాద్‌: మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి తాండూరులోని వినాయక కన్వెన్షన్‌ హాల్‌లో శనివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న విజయలక్ష్మి (జెడ్పీహెచ్‌ఎస్‌ జి బషీరాబాద్‌), శశివర్ధన్‌ ఎక్మెల్లి(జెడ్పీహెచ్‌ఎస్‌, నవల్గా), మహేశ్వరి(జెడ్పీహెచ్‌ఎస్‌ ఉ.మీ, బషీరాబాద్‌), జి.అశోక్‌రెడ్డి(ఎంపీపీఎస్‌, మంతట్టి), ఎస్‌ జగదీశ్‌(ఎంపీపీఎస్‌, కొరివ్చెడ్‌), తలారి విజయలక్ష్మి(ఎంపీపీఎస్‌, నవల్గా), పర్వీన్‌బేగం(ఎంపీపీఎస్‌, అల్లాపూర్‌), సద్దాం హుస్సేన్‌(ఎంపీయూపీఎస్‌, పర్వత్‌పల్లి), కె.శశికళ (ఎంపీపీఎస్‌, మాసన్‌పల్లి), కే.రవీందర్‌రెడ్డి(ఎంపీయూపీఎస్‌, పర్వత్‌పల్లి), చిన్నెల్లి వెంకటలక్ష్మి(ఎంపీపీఎస్‌, దామర్‌చెడ్‌), చెక్క సరిత(ఎంపీపీఎస్‌, తార్యానాయక్‌ తండా), కండి చంద్రకళ(ఎంపీపీఎస్‌, బషీరాబాద్‌తండా), డి.మంజుల(కేజీబీవీ, బషీరాబాద్‌), శ్రీనివాసులుగౌడ్‌(టీజీఎంఎస్‌, బషీరాబాద్‌) మండల స్థాయి ఉత్తమ టీచర్లుగా ఎంపికయ్యారని ఎంఈఓ దూస రాములు తెలిపారు. మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ మాధవ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్‌ వెంకట్‌రామ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కరుణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉత్తమ టీచర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇళ్లను నాణ్యతగా నిర్మించుకోవాలి


నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద కాంగ్రెస్‌ నాయకులు

మొయినాబాద్‌రూరల్‌: రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్‌, పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్‌, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎత్మార్‌పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్‌, రవీందర్‌రెడ్డి, మానయ్య, కేబుల్‌ రాజు, కిరణ్‌కుమార్‌, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయండి

చేవెళ్ల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యుడు కె.రామస్వామి కోరారు. ఈ నెల 11 నుంచి 17 వరకు వారోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్లలో పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఏడో నిజాం మీర్‌ ఉస్మాన్‌ అలీఖాన్‌కు వ్యతిరేకంగా 1946 నుంచి 1951 వరకు సాయిధ పోరాట తిరుగుబాటు జరిగిందన్నారు. ఈ పోరులో 4,500ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నిజాం పాలన అంతం చేసి హైదరాబాద్‌ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయిందన్నారు. భూస్వాముల దోపిడీని అడ్డుకొని రైతుల హక్కులను పరిరక్షించారని చెప్పారు.

జొన్నకు ఆదరణ కరువు

- ఖరీఫ్‌లో అంతంతే సాగు
- వాణిజ్య పంటలపై ఆసక్తి చూపిస్తున్న రైతులు
- రబిపైనే అన్నదాతల దృష్టి


మోమిన్‌పేట: మొరంగపల్లిలో సాగు చేస్తున్న జొన్న

మోమిన్‌పేట: పదేండ్లుగా జొన్న పంట సాగు క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఖరీఫ్‌లో అంతంతగానే ఉంది. రానున్న కాలంలో కనుమరుగైన ఆశ్చర్యం లేకపోలేదు. ఎక్కువగా నష్టాలు వస్తుండడంతో దీన్ని సాగు చేయడానికి జంకుతున్నారు. ఒక్కోసారి పెట్టిన పెట్టుబడి చేతికి రావడానికి కష్టంగా మారింది. దీంతో లాభ దాయకమైన వాణిజ్య పంటలు మేలని వాటిపై దృష్టి పెట్టారు. పత్తి, మొక్కజొన్న పంటల విస్తీర్ణాన్ని పెంచుకుంటూ సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో జొన్న పంటను అంతంతగానే పండిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఇది కోతకొచ్చే సమయంలో అతివృష్టి, అనావృష్టి సంభవిస్తుండడంతో పంట నష్టం ఎక్కువగా వస్తోంది. పైగా పెట్టిన పెట్టుబడులు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కూలీల కొరతతో రైతులు కష్టాలు పడాల్సివస్తోంది. దీంతో వారు వాణిజ్యపంటలపై దృష్టి సారిస్తున్నారు. గ్రామీణ వాసులకు ముఖ్యమైన ఆహారధాన్యం జొన్నను సాగు చేయడంలో ముందుకు రావడం లేదు. ఈ విషయంలో విముఖత వ్యక్తం చేస్తున్నారు. 10 సంవత్సరాల క్రితం ప్రతీ రైతు ఇంట్లో జొన్నలు విరివిగా ఉండేవి. ప్రస్తుతం అదే రైతు మార్కెట్‌లో రబిలో అమ్మకానికి వచ్చే జొన్నలను అవసరం మేరకే కొనుగోలు చేసుకుంటున్నారు. గతంలో పశువుల మేత కోసమైనా తప్పనిసరిగా జొన్న సాగు చేసుకొనేవారు. మరోవైపు పశుసంపద తగ్గడం కూడా వాణిజ్య పంటలపై మొగ్గు చూపేందుకు తోడ్పడ్డాయి. ఉన్న కొద్ది పాటి పశువులకు మొక్కజొన్న చొప్పనే మేతగా ఉపయోగిస్తున్నారు.

మండలంలో ఇలా..

మండలంలోని ఆయా గ్రామాల్లో సాధారణ సాగు 1,900 హెక్టారులుగా ఉంది. జొన్న పంట సాగు చేయకపోవడంతో రాను రాను ఆహారధాన్యల కొరత ఏర్పడుతుందని వ్యవసాయాధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జొన్న సాగు చేసే వారికి బీమా సదుపాయం, గిట్టుబాటు ధర, ప్రత్యేక రాయితీలు కల్పిస్తే వారు సాగుపై దృష్టి మరల్చే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

కోత సమయంలో వర్షాలు



కోత సమయంలో వర్షాలు కురిస్తే జొన్నలు నల్లబడుతున్నాయి. మొలకలు వచ్చి తీవ్ర నష్టం కల్గిస్తున్నాయి. కూలీల కొరతతో కూడా ఇబ్బందులు తప్పడం లేదు. మొక్కజొన్న వంటి పంటలు కోత సమయంలో వర్షాలు కురిసినా తట్టుకుంటాయి. నష్టాలు రావు. అందు కోసం జొన్నకు బదులు వాణిజ్యపంటలపై దృష్టి పెడుతున్నాం.

– దుర్గయ్య, రైతు, ఎన్కేపల్లి

కరెంటు ఇబ్బందులు ఉండవు


యాలాల: కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రారంభించిన కాంగ్రెస్‌ నాయకులు

- గోవిందరావుపేటకు మూడు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు
- ప్రారంభించిన కాంగ్రెస్‌ నాయకులు

యాలాల: రైతులకు కరెంటుకు ఇబ్బందులు ఉండవని కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. శుక్రవారం గ్రామంలో సుమారు రూ.30లక్షల ఖర్చుతో చేపట్టిన పనులను సొసైటీ చైర్మన్‌ సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, ఏఎంసీ చైర్మన్‌ బాల్‌రెడ్డి తదితర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంతో పాటు రైతుల పొలాలకు ప్రత్యేకంగా మూడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి విద్యుత్‌ స్తంభాలకు తీగలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో కొత్త కనెక్షన్‌ ఇచ్చారన్నారు. అనంతరం రాజేందర్‌రెడ్డిని స్థానిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ బీ బ్లాక్‌ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌, మాజీ అధ్యక్షుడు భీమప్ప, కోఆప్షన్‌ మాజీ సభ్యుడు అక్బర్‌బాబా, డైరెక్టర్లు శ్రీనివాస్‌, రాజు, మాజీ సర్పంచ్‌లు హన్మంతు, మధుసూదన్‌రెడ్డి, నాయకులు మహిపాల్‌, సత్యనారాయణ, ఖాసీం, రఘురాంరెడ్డి, నర్సింహులు, అశోక్‌, లాలు, మారుతి, కిష్టప్ప, మారుతి, శేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు

పీఏసీఎస్‌ వైస్‌ చైర్మన్‌ నాగరాజు, చౌడాపూర్‌ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌


నూతన గ్రామ కమిటీని సన్మానించిన నాయకులు

కుల్కచర్ల: ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్‌ ప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసీఎస్‌ వైస్‌ చైర్మన్‌ నాగరాజు, చౌడాపూర్‌ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్‌ పేర్కొన్నారు. శుక్రవారం చౌడాపూర్‌ మండలం అడవివెంకటాపూర్‌లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుచేస్తారన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వడిత్య రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్‌, శేఖర్‌, మండల వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ వెంకటయ్య, సలీం, రాజేందర్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

కొడంగల్‌: పట్టణ శివారులో నిర్మిస్తున్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు చేస్తున్న సహకారం మరువలేనిదని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు డాక్టర్‌ రవీంద్ర యాదవ్‌, పీ శ్రీనివాస్‌గౌడ్‌, కానుకుర్తి నర్సిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొడంగల్‌కు చెందిన బీజేపీ సీనియర్‌ నాయకుడు కరెంటు రాములు రూ.55,555 విరాళం అందజేశారు.

పీపీఆర్‌ వ్యాక్సిన్లు తప్పనిసరి

కొడంగల్‌ రూరల్‌: కాపరులు గొర్రెలు, మేకలకు పీపీఆర్‌ వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయించాలని ఎరన్‌పల్లి పశువైద్యశాల సబ్‌ సెంటర్‌ జేవీవో వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మైసమ్మ తండాలో గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాపరులు జీవాలపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. వ్యాధి నివారణకు గొర్రెలు, మేకలకు మందులు ఇస్తున్నట్లు చెప్పారు.

రికార్డు స్థాయిలో లడ్డూ వేలం

రూ.2.55 లక్షలకు కైవసం

తాండూరు రూరల్‌: పెద్దేముల్‌ మండల కేంద్రంలో నిర్వహించిన వినాయక లడ్డూ వేలం రికార్డు సృష్టించింది. హనుమాన్‌ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం రాత్రి నిర్వహించిన వేలం రికార్డు ధర పలికింది. దీనిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్‌ నాయక్‌ వేలంలో పాల్గొని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు తెగిన రోడ్డు

- అవస్థలు పడుతున్న రైతులు, స్థానికులు
- పట్టించుకోని అధికారులు

పరిగి: ఇటీవల కురిసిన వర్షాల వల్ల రైతులు సాగు చేసిన వివిధ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పొలాలకు, ఆయా గ్రామాలకు వెళ్లే కంకర రోడ్లు తెగిపోయాయి. మండల పరిధిలోని మాదారం, సిరిగాయపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకుపోయాయి. ఈ విషయంలో స్థానికులు, రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. నిత్యం పంట పొలాలకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తెగిన కంకర రహదారిని బాగు చేయించాలని కోరుతున్నారు.


తెగిన రోడ్డును దాటుతున్న రైతులు

భక్తిశ్రద్ధలతో మిలాద్‌ ఉన్‌ నబీ


అనంతగిరి: ర్యాలీలో ముస్లిం నాయకులతో స్పీకర్‌ ప్రసాద్‌కుమార్‌ తదితరులు

ధారూరు: మిలాద్‌ ఉన్‌ నబీ పండుగను పురస్కరించుకుని శుక్రవారం ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని జీపీ సమీప జామ మసీదు నుంచి కమాన్‌, బస్టాండు మీదుగా తాండూర్‌–హైదరాబాద్‌ ప్రధాన మార్గంలోని మసీదు వరకు కొనసాగింది. పట్టణ అధ్యక్షుడు మోయిజ్‌ ఖురేషి, అబ్దుల్‌రహీం పాల్గొన్నారు.

మర్పల్లి: మహ్మద్‌ ప్రవక్త చిత్రపటం, బ్యానర్లు, జెండాలతో మైనార్టీలు కొత్త మసీద్‌ నుంచి పాత మసీద్‌ మీదుగా కొత్త బస్టాండ్‌ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

పాత మసీదు నుంచి..

అనంతగిరి: వికారాబాద్‌ పట్టణంలో ముస్లింలు మిలాద్‌ ఉన్‌ నబీ పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పాత మసీదు నుంచి ప్రధాన వీధుల గుండా ఆలంపల్లి దర్గా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్‌ ప్రసాద్‌కుమార్‌ పాల్గొన్నారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పలువురు మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.


అనంతగిరి: పండ్లు పంపిణీ చేస్తున్న ముస్లిం యువకులు


ధారూరు: మాట్లాడుతున్న ముస్లిం మత పెద్ద


మర్పల్లి: మహ్మద్‌ ప్రవక్త జయంతి ర్యాలీలో మైనార్టీ నాయకులు

జీవన ప్రమాణాల పెంపునకు దోహదం

- జీఎస్టీ తగ్గింపుపై బీజేపీ నాయకుల హర్షం
- నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


అనంతగిరి: ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

దుద్యాల్‌: జీఎస్టీ స్లాబ్‌ను తగ్గించినందుకు హకీంపేట్‌ ప్రధాన చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్‌ మాట్లాడుతూ..సామాన్యులను దృష్టిలో ఉంచుకుని దీన్ని తగ్గించారన్నారు. దీంతో సాధారణ వ్యక్తులు విలువైన వస్తువులు కొనుగోలు చేసినప్పుడు జీఎస్టీ భారం తగ్గుతుందన్నారు. శివకుమార్‌, బాలకృష్ణ, మనికంఠ గౌడ్‌, రాములు, మణికంఠ, బలరాం యాదవ్‌, కృష్ణయ్య పాల్గొన్నారు.

కుల్కచర్ల: పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కరణం ప్రహ్లాదరావు అన్నారు. జీఎస్టీ తగ్గించినందుకు నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ పనిచేస్తుందన్నారు.

అనంతగిరి: పేదలు వినియోగించే వస్తువులపై జీఎస్టీ తగ్గించి కేంద్రం గిఫ్ట్‌ ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానంద రెడ్డి అన్నారు. దీంతో పేదల జీవన ప్రమాణాలు పెంచుకోవడానికి దోహద పడుతుందన్నారు. వికారాబాద్‌ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీ చౌరస్తా వద్ద మండల శాఖ అధ్యక్షుడు శివరాజ్‌ గౌడ్‌ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్‌ ఫిల్మ్‌ సెన్సార్‌ బోర్డ్‌ మెంబర్‌ బస్వలింగం, మాజీ కౌన్సిలర్‌ శ్రీదేవి, మాజీ సర్పంచులు విజయ్‌ రాజు, వెంకటయ్య, బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్‌, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి..

ప్రధాని పేదల పక్షపాతి అని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు మాధవ రెడ్డి అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష ఆధ్వర్యంలో బీజేఆర్‌ చౌరస్తాలో మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేపట్టారు.

జీఎస్టీ తగ్గించడంతో పేద, మధ్యతరగతికి లబ్ధి

మర్పల్లి: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌ రేట్లు తగ్గించడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రామేశ్వర్‌ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట పీఎం నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బలరాంగౌడ్‌, మూసని యాదవ రెడ్డి, నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్‌ కుమార్‌, మండల నాయకులు మురళీధర్‌ రెడ్డి, మధు, రమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు టౌన్‌: ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి తాండూరు బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్‌ రేట్లు తగ్గించి పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లలిత, శ్రీహరి, కృష్ణ, జాదవ్‌, కిరణ్‌, శ్రీనివాస్‌, రాజు, భీమేష్‌, రాంచందర్‌, శివ, బబ్లూ, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.


మర్పల్లిలో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


తాండూరు టౌన్‌: ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు


కుల్కచర్ల: మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నేతలు


మోమిన్‌పేట: గోవిందాపూర్‌లో శోభాయాత్రలో యువకులు


తాండూరు రూరల్‌లో..

కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు

గణేశ్‌ నవరాత్రోత్సవాల్లో భాగంగా వికారాబాద్‌, తాండూరు, పరిగి, కొడంగల్‌లో ఏర్పాటు చేసిన ఆయా మండపాల వద్ద పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు, అన్నదానంలో అధికారులు, రాజకీయనాయకులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం కొందరు డప్పులు, బ్యాండ్‌ మేళాలతో, ఆట పాటలతో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్నారు. ఆయా మండపాల వద్ద నిర్వహించిన వేలంలో లడ్డూ దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు.


మర్పల్లి: పూజలో ఉత్సవ కమిటీ సభ్యులు


పూడూరులోని చన్గోముల్‌లో..


బొంరాస్‌పేట: ప్రత్యేక పూజలో శివాజీనగర్‌ వినాయక ఉత్సవ కమిటీ